


పని పూర్తి కాగానే తిరుగు ముఖం పెట్టి ఉంటే నాకు ఇంత మనస్తాపం ఉండేది కాదు. బస్టాండుకు వెళ్ళాక అక్కడో మిత్రుడు కనిపించాడు. బాతాఖానీలో పడి, కాలాన్ని ఖూనీ చేసి, పదిలేశాం.. అప్పుడే తెలిసింది, చిన్ననాటి స్నేహితుడు సోమయాజులు కలెక్టరేటులో పెద్ద క్లార్కుగా పనిచేస్తున్నాడని.

హైదరాబాద్ నుంచి వచ్చిన వాడిని స్నేహితుడు ఉన్నాడని కూడా వెళ్ళిపోతే ఏం బావుంటుంది. తెలిస్తే బాధ పడతాడు. అందుకనీ వాళ్ళనీ వీళ్ళనీ అడిగి రిక్షాలు ఎక్కుకుంటూ దిగుకుంటూ ఇల్లు పట్టుకున్నాను. గుమ్మంలో అడుగు పెట్టగానే కనిపిస్తాడని, వెంటనే ఉనివి తీరా కౌగలించుకోవాలనీ కొండంత కోరికతో చేతులు సిద్ధంగా ఉంచుకొని ఆత్రుతగా నడిచాను.

తలుపులు తీసే ఉన్నాయి. హాల్లో లైటు వెలుగుతోంది. ఎవరూ కనిపించలేదు. "జాలూ" అని పిలిచాను. ఇంకో రెండుసార్లు పిలిచాను.. ఎవరూ పలక లేదు. ఇక లాభం లేదని "సోమయాజులుగారు" అన్నాను గట్టిగా.

"ఎవరు" అంటూ ఒకావిడ వచ్చి, "ఇంకా రాలేదు" అని వెళ్ళి పోయింది.

ఆవిడను వెనక్కి పిలిచి పరిచయం చేసుకున్నాను.

"అలాగా—కూర్చోండి" అని బయట కుర్చీ వేసి వెళ్ళింది.

కాసేపటికి ఒక ముసలాయన—జాలుగాడి తండ్రి ప్రవేశించి, "ఎవరు వారు" అంటూ నా ముఖంలో ముఖం పెట్టి అడిగాడు.

"నేనండి సుబ్బుని" అన్నాను ఆయనకు జ్ఞాపకం రాలేదు.

"నా పేరు సుబ్రహ్మణ్యం అండీ. రోజూ స్నానం చేసేటప్పుడు సబ్బుకోసం పేచీ పెడుతుంటే మీరే కదా "సుబ్బు" అని పిలిచేవారు" గుర్తు చేశాను.

"ఓహో, సుబ్బటోయ్. బాగున్నావా? ఎక్కడుంటున్నావు? మీ నాన్నగారు కులాసానా? పిల్లలెందరు?" ఇలా ప్రశ్న మీద ప్రశ్న వేసి, అందరి గురించీ వాకబు చేసి, ఒక గంటసేపు నా ప్రాణం తీశాడాయన. పెద్దవాళ్ళకి ముసలితనంతోపాటు చాదస్తం కూడా పెరుగుతుంది. అన్నిటికి ఓపికగా జవాబు చెప్పి అలసి పోయాను. అప్పుడే 'జాలు' గాడు ప్రవేశించాడు.. వాడిని చూడగా ఉత్సాహం పుట్టుకొచ్చింది. కుశల ప్రశ్నలు వేసుకుని పదినిముషాలు గడిపేశాం.

"పద, బయటకు వెళ్దాం" అన్నాను.

"ఇప్పుడా, ఎందుకు? భోజనం చేశాక ఓపిక ఉంటే వెడదాం".

"వద్దు".

"ఏం? వారాలేమైనా ఉన్నాయా?" అడుగుతుండగా కరెంటు పోయింది.

"అలాటిదేం లేదు" టవున్‌లో కాపురం చేసే వాళ్ళకి హఠాత్తుగా అతిథులు వస్తే ఇబ్బందిగా ఉంటుంది. ఉన్నది అతిథికే పెట్టేసి, ఇంటావిడ పస్తు పడుకోవలసి వస్తుంది. అందుకని నేను మీరింట్లోను భోజనం చేయడానికి అంగీకరించను. ఈ మాట చెప్పే కి అంటే బాధ పడతాడని ఆలోచిస్తున్నాను

"నీ కోసం ప్రత్యేకంగా ఏమీ వండక్కర్లేదు పడు." నా ఆలోచనలు గ్రహించినట్లు బలవంతం చేశాడు.

పన్నెండు గంటల వరకూ కొవ్వొత్తుల వెలుగులో కబుర్లు చెబుతూ ఒక వెయ్యి దోమల్ని చంపేశాను. "వెయ్యి" అని లెక్క చెప్పాను కాబట్టి కబుర్లు మన స్ఫూర్తిగా చెప్పలేదని అనుకోవచ్చు. అలాటిదేమీ లేదు. ఉజ్జాయింపుగా చెప్పాను. అదెలా అంటారా? తెల్లటి నా చేతులు ఎర్రగా మారాయి కాబట్టి, హైదరాబాదులో దోమలు అపారం. నవంబరు నెలలో కూడా చల్లటి గాలి లేకపోవడానికి తోడు ఈ దోమలు కలిశాయంటే ఆ బాధ వర్ణనాతీతం. పగలు ఎండ మాడ్చి చంపేస్తుంది. వీళ్ళు ఎలా ఉంటున్నారా అనిపించింది.

దోమలూ, ఉక్కబోతా, మురికి కంపూ, పక్క వాళ్ళ గుర్రూ కలసి నాకు నిద్ర లేకుండా

చేశాయి. తెల్లవారుజామున నిద్ర పట్టింది. అంతలో సుప్రభాతం, మంత్రాలు చెరో చెవిలో ఊది నిద్ర లేపాయి. పట్టుపంచె కట్టుకున్న "జలగాడు" వచ్చి "ముఖం కడుక్కుని స్నానం చేసెయ్. హారతి తీసుకుని కాఫీ తాగేద్దాం." తొందర చేశాడు.

రాత్రంతా నిద్ర లేదు కాబట్టి తల స్నానం హాయిగా ఉంది. పూజా మందిరం లోకి వెళ్ళాం.

అగరు వత్తుల సువాసన నన్ను పలకరించింది. ట్యూబు లైటు కాంతి పచ్చగా పర్చింది. కుందుల్లో వెలిగే వత్తులు ఆహ్వానిస్తున్నట్లు నాజూకుగా రెపరెపలాడాయి. 'దేవుడి పేరు చెప్పి మీరు నన్ను మింగేస్తారుగా' అన్నట్లు దీనంగా చూశాయి సగం తోలు వలిచిన అరటి పళ్ళు. నివేదనకని నన్ను రెండు ముక్కలు చేశారు' అన్నాయి కొబ్బరి చిప్పలు. కన్నీరు చుక్క చుక్కలుగా కారుస్తూ. ఇవేమీ పట్టి పట్టి నా కళ్ళు పటం మూలలా పరిశీలిస్తున్నాయి.

నా దృష్టి ఒక చోట ఆగిపోయింది. అక్కడ నుంచి చూపు మరల్చటం కష్టమైపోయింది. ఎంత హుందాగా ఉంది. ఎంత అందంగా సృష్టించబడింది. నాకు తెలికుండా ఆ సృష్టి కర్తకు నమస్కారం చేసేశాను. మొదటి చూపులోనే ఇంత ఆకర్షణ, ఆరాధన కలగడం నా విషయంలో విచిత్రం అనిపించింది.

అందమైన దాన్ని చూడగనే ఆరాధన కలగడం లోక సహజం. అది స్వంతం కావాలనుకోవడం చేసుకోవడానికి ప్రయత్నించడం మానవ నైజం. స్వంత మయ్యాక ఆరాధన తగ్గి పోవడం కూడా సహజమే. ఈ విషయంలో మాత్రం ఆరాధన తరుగకుండా పెరుగుతుందనిపించింది. ఎలాగైనా నా దాన్ని చేసుకోవాలనే పట్టుదల పెరిగింది. ఆలోచనలతో నాకు తెలికుండా హారతి, ప్రసాదం తీసుకున్నాను.

"రా పోదాం" అన్నాడు 'జలు.'

కొంత సేపు నిలబడితే వీడి సొమ్మేం పోయింది. ఊరికే తొందర పెట్టేస్తున్నాడు అని ఒక రకమైన కోపం వచ్చింది. వెనక్కి వెనక్కి చూసుకుంటూ తప్పనిసరిగ వాడి వెంట బయటకు వచ్చాను. నా మనసు అక్కడే ఉంది. అడిగితే బాగుంటుందా. కాదనడనే ధైర్యం ఒక మూల నుంచి పుట్టుకొచ్చింది. చాలా కాలం తరవాత కలిశాం కాబట్టి ఒప్పుకుంటాడని అనిపించింది.

కాఫీ తాగుతుండగా "నే నోటి అడుగుతాను. కాదనకుండా ఉంటావా?" అడిగాను.

"ఏమిట్రా అది?"

"ముందు ప్రామిస్ చెయ్."

"చిన్న పిల్లల్లా ఒట్లు, ప్రామిస్‌లూ ఎందుకు కాని విషయం చెప్పు. నేను కాదన గలిగేది నువ్వు అడగవులే, చెప్పు."

కొంత సేపు మాట్లాడకుండా ఊరుకున్నాడు. అడగనా? వద్దా?? అడిగితే బాధ పడతాడేమో అని ఆలోచిస్తుంటే వాడు రెట్టించాడు.

నేను ధైర్యం చేసి అడిగేశాను.

వాడి ముఖం పాలిపోయింది. వెంటనే తమాయించుకుని "సారీ బ్రదర్! అడగరానిది అడిగావు. ఎవరైనా ఇలా అడుగుతారని కలలో కూడా ఊహించలేదు" అన్నాడు.

నేను అడిగింది ఎవరైనా కాదంటే ఆత్మహత్య చేసుకోవాలని పిస్తుంది. అందుకే ఎవరినీ ఏదీ అడగను. కాదనరనే గట్టి నమ్మకం ఉంటే అడుగుతాను. అనుకున్నది తారుమారుకావడంతో నేను అగాధంలోకి క్రుంగిపోతున్న భావం ఏర్పడింది.

"ఆ శివ పార్వతుల విగ్రహాన్ని పంచలోహాలతో తయారు చేయించాను. అందుకు బోలెడు డబ్బూ కాలమూ ఖర్చయ్యాయి. ఆ విగ్రహం మా ఇంటికి వచ్చాక మాకు అన్ని విధాలా కలిసి వచ్చింది. మేము ఎంతో భద్రంగా దాచుకుని పూజిస్తున్నాం" అన్నాడు.

"అలాంటిదే మరొకటి చేయించుకో. పోనీ నాకు చేయించు. ఊహు ఎందుకో మళ్ళీ అలా తయారవుతుందనే నమ్మకం లేదు. ఇదే కావాలి!!

వాడు ఒప్పుకోలేదు.

నేను ఏమీ మాట్లాడలేక పోయాను.

"నేను ఇద్దామని అనుకున్నా ఇంట్లోవాళ్ళు ససేమిరా అంగీకరించరు!! అన్నాడు.

"అది తయారు చేసిన వాడి వివరాలు చెప్పు" అన్నాను కాసేపు ఆలోచించి.

"అతను ఇక్కడ ఉండడం లేదు. రెండు సంవత్సరాల క్రితం విజయవాడలో ఉన్న కొడుకు దగ్గరకు వెళ్ళిపోయాడు" అని పాత డైరీలు వెదికి అడ్రసు ఇచ్చాడు.

వెంటనే బయలుదేరి విజయవాడ వెళ్ళాను. అతను ఆరునెలల క్రితం చనిపోయాడని విని నీరు కారిపోయాను. హైదరాబాద్ వెళ్ళిపోదామని స్టేషనుకి వెళ్ళి టికెట్ తీసుకున్నాను. రైలు ఎక్కుతుండగా ఏలూరు వెడితే— అనిపించింది. ఏలూరు వెళ్ళి విషయం చెప్పాను.

"నువ్వు ఏం చెయ్యమంటావు?"

"ఒక నెల రోజుల పాటు ఆ విగ్రహం నాకియ్యి. అలాంటిదే చేయించుకుంటాను. సరిగ్గా నెల కాగానే ఇచ్చేస్తాను" అన్నాను ఆశగా.

తల అడ్డంగా ఊపాడు.

పెళ్ళి అయ్యాక వీడు చాలా మారిపోయాడు. స్వార్థం పెరిగిపోయింది. కనీసం బాల్య స్నేహానికి విలువ ఇవ్వటంలేదు. నాలో కసి పెరిగింది. "ఆ విగ్రహాని ఫోటో తీయడానికైనా ఒప్పుకుంటావా?" సీరియస్‌గా అడిగాను.

"నీకు చాలా కోపం వచ్చేసింది." నవ్వాడు "నాకు అభ్యంతరంలేదు" అన్నాడు.

అడగడమే తడవుగా ఒక మంచి ఫోటోగ్రాఫర్ని తీసుకువచ్చి, వివిధ కోణాల్లో ఆరడజను ఫోటోలు లాగించాను. ఆ ప్రింట్లు తీసుకున్నాను.

శివ పార్వతుల విగ్రహం నా కళ్ళముందు అస్తమానం కనిపిస్తోంది. మరచిపోదామనుకున్నా మరుపు రావడం లేదు. అలాంటిది చేయించాలన్న ప్రయత్నం నెరవేరటం లేదు. ఫోటోలతో సంతృప్తి పడలేకపోతున్నాను. ఏ పని చేయబుద్ధి కాక నెల రోజులు సెలవు పెట్టేశాను.

* * *

పది రోజులు గడిచాయి.



శీఘ్ర వ్యాధులకు ఉత్తమమైన వైద్యం!
నరముల బలహీనత
ధాతుపుష్టి, యవ్వనశక్తి
హెర్నియా చర్మవ్యాధులకు
పోస్ట్ ద్వారా కూడా కలదు
వరిబీజం (బుడ్డ)
మూత్రవ్యాధులకు
ఆపరేషన్ లేకుండా-రండి
డా॥ దేవర, ఫోన్: 551, మార్కెట్ ... తెనాలి.
బ్రాంచి: 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాసు—17

ఎలాంటి
అజీర్ణమైనా
మంత్రించినట్లే
నయమవుతుంది

హ్యూలెట్స్ మిక్చర్


ఇమ్మల్ని మరీ మరీ ఆకర్షించే!
22 CT బంగారు కవరింగు
ఆభరణములు
గోల్డు కవరింగు వర్క్సు
రుస్తుంబాద - మచిలీపట్నం 521001
ఆంధ్ర ప్రదేశ్ లో ఏజన్సీలు
ఇవ్వబడుచున్నవి
VIJAYA/Masula

FREE ! ! ! **ముత్యాల సరాలు** ఉచితం!!

## అడ్డదారి

రాజుగారికి వేటాడటం అంటే ఎంతో ఇష్టం. అందుచేత వారు చాలా ఖరీదు పెట్టి వేట కుక్కనొకదాన్ని కొన్నారు. దానిని వెంట పెట్టుకొని వేటకు వెళ్ళారు. కారడవిలో ఆవేటకుక్క పెద్దపులి వాసనను పసిగట్టి అదివెళ్ళిన త్రోవలో కొంత దూరం వరకు పరుగులు తీసింది. రాజుగారు ఎంతో జాగ్రత్తతో దానిని వెంబడించారు. అది కొంతదూరం పరుగెత్తి నేలలో మూతిపెట్టి వాసన చూస్తూ ఆ దారి విడచి మరో దారి పట్టింది. ఇప్పుడు ఆ కుక్క పెద్దపులిని వెంబడించడం మానేసి దాని దారిలో అడ్డంగ పరుగెత్తిన జింకను వెంబడిస్తుంది. రాజుగారు ఏదో ఒకటి జరుగుతుందనే ఆశతో కుక్కను వెంబడిస్తున్నారు. కుక్క కొంత దూరం జింకను వెంబడించి మరల నేల మట్టిని వాసన చూసి జింక వెళ్ళిన దారిలో అడ్డంగ పరుగెత్తిన కుందేలు వెంట పడింది. కొంతదూరం పోయిన పిమ్మట, ఆజాగిలం మరల మట్టిని వాసన చూస్తూ కుందేలు వెళ్ళిన త్రోవను వదలి ప్రక్కకు పోయి అక్కడొక చోట నిలిచి గట్టిగా మొరుగుతుంది. ఏదో పెద్ద జంతువు ఎదురు పడిందని రాజుగారు కడు జాగ్రత్తతో తుపాకీని గురిపెట్టుకొని వడివడిగా నడుచుకొంటూ వచ్చారు. తీరా చూస్తే ఆ జాగిలం రావి చెట్టుమీద పరిగెత్తి పోతున్న అడవి పిల్లిని చూసి ఆర్భాటంగా మొరుగుతుంది.

మనలో చాలా మంది ఈ వేటకుక్కను పోలినవారే. ముందు ఎంతో ఆర్భాటంగా ఒక మంచి పనిని మొదలు పెట్టుకుంటాము. అయితే దారిలో ఏవేవో ఆటంకాలు, అడ్డు బండలు, ఆకర్షణలు, పట్టిన దారి వదలి ప్రక్కకు తొలగిపోయి, క్రమక్రమంగ చేరవలసిన గురి నుండి దూరంగా పోతూ మొదట అనుకున్న సదుద్దేశాలకు, సద్విషయాలకు స్వస్తి చెప్పి వ్యర్థమైన వాటియొక్క అన్వేషణలో పడి అడ్డదారిలో పోగిపోతాము.

అనేకమంది భక్తులు కూడ అంతే. సమీపంగా నివసిస్తూ సత్క్రియలనొనర్చుచూ, దివ్యమైన వెలుగు బాటలో నడక సాగించి గమ్యస్థానం చేరాలనే సదుద్దేశంతో ప్రథమంగా పనులు ప్రారంభించినా, కొలది కాలంలోనే ఇహలోక సంబంధమైన ఆకర్షణలో పడిపోయి, వాటి ఆకర్షణలో ఆసక్తి కలిగి ఒక దాన్ని తరిమి పట్టుకోవలెనన్న ప్రయత్నం మరొక దానికి దారి తీస్తుండగా, మొదట అనుకొన్న గమ్యం నుండి చూస్తూ చూస్తుండగనే చాలా దూరం వెళ్ళిపోతుంటారు. అనుక్షణం దేవునికి మహిమ, ఘనత కల్గునట్లు మనం జీవించాలి గాని అధికారం, ఆనందం, ఐశ్వర్యం, పేరు ప్రతిష్ఠలు, గుర్తింపు ఇటువంటి తుచ్ఛమైన కోరికల అన్వేషణలోపడి కర్తవ్యభ్రష్టులు కాకూడదు.

భగవత్ ధ్యానం, సంకీర్తన, సత్సహవాసం, పరిశుద్ధ గ్రంథపఠనం, ప్రార్థన ఇటువంటి వన్నీ ఆధ్యాత్మిక వ్యాయామాలు. వాటిని అభ్యసించుటలో వెనుక బడినప్పుడు పరిశుద్ధ శక్తిని పోగొట్టుకొని, పర సంబంధమైన సంగతులకు దూరమై లోకపు ఆకర్షణలో మునిగిపోవుట సత్యం. లోక సహవాసము నుండి దూరంగా నివసింపనియెడల దైవ సహవాసమునకు దూరం కావలసి వస్తుందేమో.

— చదలవాడ చంద్రమతీదేవి


| ఉచితం | ఉచితం |
|---|---|
| మీకు బైబిల్‌కు సంబంధించిన ఉచితంగా లభించే అంశమైన పుస్తకాలు కావాలనుకుంటే ఒక పోస్టుకార్డుమీద మీ అడ్రసు స్పష్టంగ వ్రాసి మాకు పంపండి. పోస్టు ఖర్చులు కూడా మేమే భరించి మీకు ఉచితంగా పుస్తకం పంపుతాము. HOPE | ఇదే అడ్రస్: S. జాన్ డేవిడ్, A.M.G., పోస్టు బాక్సు—12, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా |

Gospel Message Inserted by A.M.G.


"శ్రీ కంటబాబా వారు వచ్చారట. వేలమంది భక్తులు ఆయన్ని చూడ్డానికి వెడుతున్నారు. మనం వెడదామండీ" అంది నా భార్య.

ఈ దేశంలో బాబాగారికి లక్షలమంది భక్తులు ఉన్నారని, అడక్కుండనే భక్తులు కోర్కెలు చిటికెలో తీర్చే మహత్తు ఆయనకు ఉందని విన్నాను. ఇలాటి విషయాలలో నమ్మకం లేనివారు సైతం ఆయన దర్శనం కాగానే పరమ భక్తులుగా మారిపోతారని అనుకుంటుంటారు. శ్రీవారిని ఫోటోలలో చూడడమే కాని ప్రత్యక్షంగా నాకు చూసే అవకాశం కలగలేదు. శెలవులోనే ఉన్నాను కనక "సరే" అన్నాను.

ఉదయం ఆరు గంటల వేళ అంత చలిలోనూ వేలాది భక్తులు బాబావారి దర్శనార్థం వచ్చిపోతున్నారు. కొందరు భజనలు చేస్తున్నారు. మరికొందరు శ్రీవారి నామ సంకీర్తనంలో లీనమై పోయారు. ఇంకా కొందరు వారి మహిమలను పాట రూపంలో పెట్టి సినిమా ట్యూన్లు కట్టి పాడేస్తున్నారు. అన్ని తరగతుల వాళ్ళూ అక్కడ ఉన్నారు. ఇంత మందిలో ఏ కొద్ది మందికో శ్రీవారి ఆశీర్వాదం ప్రత్యేకంగా లభిస్తుందని అనుకుంటుండగా విన్నాను. ఎన్ని వేల మంది భక్తులు ఉన్నా శ్రీవారి సంకల్ప బలం వలన అందరికీ తీర్థ, ప్రసాదాలు, మృష్టాన్న భోజనాలు సమృద్ధిగా లభిస్తాయని చెప్పుకుంటున్నారు. బాబావారి శిష్యులు హడావుడిగా వచ్చారు. భక్తులందరికీ కనబడడానికి వీలుగా ఎత్తుగా నిర్మించిన ఒక తిన్నెపై ఖరీదైన ఎర్రటి తివాచీ పరిచారు. దానిమీద ఒక పులి తోలు వేసి, చేతులు కట్టుకు నిలబడ్డారు.

మరికొందరు శిష్యులు రంగస్థలం ప్రవేశం చేసి, "స్వామి వారు వస్తున్నారు. నిశ్శబ్దంగా ఉండండి" అని ప్రకటించారు.

ధవళ వస్త్రాలు ధరించి, దండ కమండలాలు చేతబట్టి, శిష్యుల వెంట స్వామివారు విచ్చేసి, తనకు ఏర్పాటు చేసిన ప్రదేశాన్ని ఆక్రమించారు. భక్తులు సాష్టాంగ దండ ప్రమాణాలు ఆచరించారు. అందరినీ కూర్చోమని సంజ్ఞ చేసి, ధ్యానంలోకి వెళ్ళారు. భక్తులు సమర్పించిన పూలు, పళ్ళు ఇతర కానుకలు లోపలకు చేరవేస్తున్నారు శిష్యులు.

పదినిముషాలు గడిచాక, బాబా కళ్ళు తెరిచి ఒక్కసారి అందర్నీ పరిశీలించాడు. భక్తులు ఆతృతగా చూస్తున్నారు. శ్రీవారి దృష్టి ఒక చోట నిలిచింది. దగ్గరకు రమ్మన్నట్టుగా తమ దివ్య హస్తాన్ని ఒక్కసారి కదిపారు. ఎవరా అదృష్టవంతులు అని అటువేపు చూశారు ప్రక్కవాళ్ళు. "నిన్నే నిన్నే" అంటుంటే ఒక ముసలామె లేచి నిలబడింది. బాబాకు నమస్కరించింది. ఇద్దరు శిష్యులు ఆమెను సమీపించి అందరినీ తప్పించుకుంటూ జాగ్రత్తగా తీసుకువెళ్ళారు.

"నీ మనవరాలికి పెళ్ళి కాలేదని బెంగ పెట్టుకున్నావు కదూ!" అన్నారు బాబా.

పట్టరాని ఆనందంతో ఆవిడ నోట మాట రాలేదు. తల వూపింది.

చిరునవ్వుతో కళ్ళు మూసుకుని ధ్యానించగానే బాబా హస్తాలను ఒక మంగళ సూత్రం అలంకరిం

చింది. ఆ బంగారు మంగళ సూత్రాన్ని (మాత్రా నికి బంగారం లేదనుకోండి. అది నూలు తాడే. బిళ్ళలు బంగారంతో చేసినవా? లేదా? ఆవిడ బయటకు వచ్చాక తేల్చుకుంటారు. అవునని ఒప్పుకుంటారు. అది వేరే విషయం) ఆమెకిచ్చి వెళ్ళిరా అన్నారు.

ఆమె కదలి పోగానే ఒక నడివయసు వ్యక్తిని పిలిపించారు. అతను రోగిష్టి వాడిలా ఉన్నాడు. కాస్త విభూతి సృష్టించి ఇస్తూ "త్వరలో ఆరోగ వంతుడివి అవుతావు. రోజు ఒక గంటసేపు సూర్య నమస్కారాలు చేయి. రాగి చెంబుతో నిలువ ఉన్న నీళ్ళు తాగు" అన్నారు.

శ్రీవారి సంజ్ఞ ననుసరించి ఒక యువతి ఆయనను చేరి అణకువగా నిలబడింది. ఆమె తల నిమిరారు. "నీకు సంతానం కలుగుతుంది" అంటూ తీర్థం ఇచ్చారు. కమండలం కింద పెట్టి దోసిలి పట్టగానే ఒక ఏపిల్ పండు వచ్చింది. "పూజ చేసి ఇది భక్షించు. పది రోజుల పాటు ఉపవాసం చేస్తూ నీ భర్తకు దూరంగా ఉండు. ఈ పది రోజులూ నీ భర్త నిన్ను విడిచి ఉండకూడదు. తెలిసిందా" అన్నారు.

"మహాప్రసాదం స్వామీ." ఆమె భక్తి పూర్వ కంగా కళ్ళకు అద్దుకుని కాళ్ళకు నమస్కరించింది. రెండు నిమిషాలు పాటు నిమురుతూ లేవనెత్తారు.

మరొక స్త్రీ బాబాను సమీపించింది. కళ్ళతోనే ప్రశ్నించారు. "నా భర్త నన్ను వదిలి ఎక్కడికో వెళ్ళి పోయాడు స్వామీ" అంది.

"వెళ్ళిన వాడి గురించి విచారించకు. త్వరలో వస్తాడు. నీ ప్రయత్నం నువ్వు చేయడం మరిచి పోకు" అని చెప్పగానే విభూతి, తీర్థం తీసుకుని ఆమె వెళ్ళిపోయింది.

తరవాత ఒక వయస్సై పెద్ద వ్యక్తి బాబాను సమీపిస్తూ, "ఇప్పుడే ఇచ్చేస్తాను" అంటూ ఒకళ్ళ దగ్గరి కండువా తీసుకున్నాడు. శ్రీవారి చేయిలో నిలబడి "స్వామీ" అన్నాడు విచారంగా.

"బాధ పడకు. తొందరలో ఋణ విముక్తి కలుగుతుంది" అంతే. అతను బాబా కాళ్ళ మీద పడ్డాడు.

"లే నాయనా" అని నాలుగు సార్లు అంటేనే కాని లేవలేదు.

'ఋణ విముక్తి'కి నలుగురూ నాలుగు రకాల అర్థంకాక పోయినా రెండు రకాల అర్థం చెప్పుకో వచ్చు.

అలా ఒక పదిహేను మందికి శ్రీవారి దీవెనలు లభించాయి. నా మనసు రెపరెప లాడింది. అనంత మైన భక్తి ఏర్పడి పోయింది. కొంత కాలం శ్రీవారి సేవలో తరించి పోదామని నిశ్చయించు కున్నాను. నా భార్య ఏ విధమైన అభ్యంతరం లేవదీయ లేదు. సెలవులో ఉన్నాను కాబట్టి ఏ అడ్డూ లేదు. స్వామి వారి సేవలో అంతు లేని ఆనందం అనుభవిస్తూ ఇరవై రోజులు గడిపేశాను. ఇంకో అయిదు రోజుల తరవాత బాబా విజయవాడ వెడతారు. మరో నెల రోజులు సెలవు పొడిగించి వారితో విజయవాడ వెళ్ళాను. అక్కడ పదిహేను రోజులు గడిచాయి. ఒక శుభోదయాన వారి కరుణా కటాక్ష వీక్షణములు నాపై నిలిచాయి. నా ఆనందానికి అవధులు లే పోయాయి.

"నీ కోరిక ఏమిటి భక్తా!" అడిగారు దయార్ద్ర కంఠంతో.

"స్వామీ! తమరు సర్వజ్ఞులు. నా కోరిక మీకు తెలియదా ప్రభూ" అన్నాను భక్తి ప్రపత్తులతో.

"మేము గ్రహించినాము. అయినను నీవే చెప్పిన నీకునూ తృప్తికరముగా ఉండును."

నా భుజాన వేలాడుతున్న సంచీలో ప్రాణప్రదంగా దాచుకున్న ఫొటో తీసి "ఇలాటి విగ్రహం కావాలి స్వామీ" అని వివరాలు తెలియజేశాను.

వారు తపస్సమాధిలోకి వెళ్ళి పోయారు. నేను అలాగే నిలబడి ఉన్నాను. కొంత సేపటికి కళ్ళు తెరిచారు. నేను కోరిన విగ్రహం వారి చేతుల్లో నిలిచి ఉంది. నా ఆశ్చర్యానికి అంతు లేదు. దాన్ని నాకు ఇస్తూ భక్తి శ్రద్ధలతో ప్రతిష్ఠించి వంద మందికి తక్కువ కాకుండా రెండు రోజుల పాటు అన్న దానం చేయమని, క్రమం తప్పకుండా పూజ చేయమని చెప్పారు. అనుకున్నది సాధించిన విజయ గర్వంతో నేను హైదరాబాద్ చేరుకుని వారి ఆజ్ఞానుసారం సక్రమంగా పూజలు చేస్తున్నాను.

• • •

వారం రోజులు గడిచి పోయాయి.

ఉదయం అయిదు గంటల వేళ నేను పూజ పూర్తి చేస్తుండగా తలుపుల చప్పుడు వినిపించింది. పూజ గబగబా పూర్తి చేసి, తలుపులు తీశాను.

ఎదురుగా బ్రీఫ్ కేస్ పట్టుకుని 'జాలు' కనిపించాడు. నేను ఆశ్చర్య పోయాను. నేను అడిగింది కాదన్నా నని బాధ పడి ఇలా వచ్చాడేమో అనుకున్నాను. అందుకు కారణం వాడి ముఖంలో కనిపించిన దిగులు.

కారణం అడక్కుండానే—"నువ్వు అడిగినప్పుడు కొన్ని రోజుల పాటు ఆ విగ్రహం నీకు ఇస్తానా బాగుండేది. ఇప్పుడు అది కనిపించడం లేదు" అన్నాడు.

నాకు మతిపోయింది. "ఇంట్లోది ఎలా మాయ మయింది" అడిగాను.

"అదే అర్థం కావడం లేదు. ఆ రాత్రి పూజ చేసి మామూలుగా తలుపు వేశాం. మరునాడు శలవు కదాని ఆలస్యంగా పడుకున్నాం. ఉదయం తొమ్మిది గంటలు కొట్టేవరకు ఎవరికీ మెలుకువ రాలేదు. స్నానం వగైరా పూర్తి చేసి పూజా మందిరంలోకి వెళ్ళాను. వేసిన తలుపులు వేసినట్లే ఉన్నాయి. దొంగతనం జరిగిన చిహ్నాలేవీ కనిపించ లేదు. కాని విగ్రహం కనిపించ లేదు. వెంటనే పోలీసు రిపోర్టు ఇచ్చా ననుకో. ఇంతవరకు ఆచూకీ తెలియ లేదు."

నన్ను అనుమానిస్తున్నాడా. తీర్చుకోవడానికే వచ్చాడా.

"ఈ రోజు జిల్లా కలెక్టర్ల మీటింగు ఉంది. మా కలెక్టర్‌తో నేనూ రావలసి వచ్చింది."

ఆ విగ్రహం పోయినందుకు నాకూ బాధగా ఉంది. అయినా నే నేం చేయగలను.

జాలుగాడి స్నానం అయ్యాక మా దేవుని అల్మారా దగ్గరికి తీసికెళ్ళి నా విగ్రహం చూపించాను.

"అచ్చు మా విగ్రహం లాగే ఉంది."

నా కథ చెప్పాను.

"ఒకసారి చూడనా?"

"అదేం, అలా అడుగుతున్నావు? చూస్తే తప్పేమిటి?"


విగ్రహాన్ని ఆసాంతం పరీక్షించి, కుడి చేత్తో నిమిరాడు. "ఇది నేను చేయించిన విగ్రహమే" హటాత్తుగా అన్నాడు.

గుండె ఆగినంత పని అయింది. దొంగతనం అంటగట్టి పోలీసులకు అందజేయడు కదా!

"ఫొటోలు తీయించావుగా. ఈ పక్కన చిన్న బొడిప, దాని కింద 'ఎస్. ఎల్.' ఉంటుంది చూడు" అన్నాడు.

ఆ ఫొటోలతో పరీక్షిస్తే వాడు చెప్పింది నిజమయింది.

బాబా తన శక్తితో ఈ విగ్రహాన్ని సృష్టించి



నాకు ఇద్దరమూ నిజమే.

రెండు సత్యాల నడుమ ఏది అసత్యమో తేల్చుకో లేని సంకట స్థితి ఏర్పడింది. నా దంటే నా దని పెద్దక్క పోట్లాడలేము. ఇంట్లో వాదించుకుంటూ కూర్చోలేము. అదీకాక ఇద్దరం చిన్న నాటి స్నేహితు లం. తెలుపు వలన అబ్బిన సంస్కార మొక్కటి మధ్యలో అడ్డొస్తూ ఉంది.

"ఈ మాయ ఏమిటో అర్థం కావడం లేదు" అన్నాడు.

నా మెదడు చిక్కుకుపోయింది.

"బాబాకి వస్తువులు సృష్టించి భక్తులకు ఇచ్చే శక్తి ఉంది. అది యధార్థమే అని నేను అనుకుం టాను. ఎందుకంటే కొందరు ప్రత్యక్ష సాక్షులు నాకు చెప్పారు. నా విగ్రహం మాయం కావడంలో అంతరార్థం ఏమిటో తెలియడం లేదు. సరే, నాకు పని ఉంది. నేను వెడతాను" అని వెళ్ళి పోయాడు.

వాడేం చేస్తాడు, నేను ఏం చెయ్యాలి అని అర్థం కాక నా మెదడు మొద్దు బారి పోయింది.

* * *

సాయంత్రం ఆరు గంటలు దాటాక ఇద్దరం కలిసి ఒక స్నేహితుడిని కలిసి మా సమస్య వివరించాం. వింటుంటే అతను ఏమీ మాట్లాడ లేదు. ఆతనేం చెబుతాడా అని ఆలోచిస్తున్నాం..

"ప్రతి మనిషిలోనూ ఏదో ఒక శక్తి అంతర్లీనమై ఉంటుంది. పరిస్థితుల ప్రభావం వల్లనో, ఇతరుల ప్రోత్సాహం వల్లనో, ఆ శక్తి ప్రేరేకి వస్తుంది. కొంతమంది భవిష్యత్తు గురించి చెబుతారు. వాళ్ళు చెప్పినట్లు జరుగుతుంది. కొందరు కనికట్టు విద్యల ద్వారా కొన్ని వస్తువులు సృష్టిస్తారు. కొంత సేపటికి ఆ వస్తువుల ఆకారం ఉండదు. కనికట్టు అందరి మీదా పని చేస్తుందనే నమ్మకం లేదు. బాబా తదితరులు సృష్టించే వస్తువులు మాయం కావు. ఎందుకంటే కొన్ని వస్తువులను వారు తమకు అందుబాటులో ఉంచుకుంటారు. సమయ సందర్భాలను అనుసరించి ఆ వస్తువులనే రప్పిస్తారు. మనకు ఒక వస్తువు సృష్టించి ఇచ్చారు అంటే తమకు అందుబాటులో దాచిన వస్తువులలో ఆ వస్తువు తగ్గి పోతుంది. అధిక శక్తిగల వారు తమకు అందు బాటులో లేని వాటినికూడా సృష్టించి ఇవ్వగలరు. అయితే కొంత పరిధిలో గల వస్తువులను మాత్రమే సృష్టించ గలరు. తాము సృష్టించిన దాన్ని తిరిగి యధా స్థానం లోకి పంపించే శక్తి కొందరికి మాత్రమే ఉంటుంది" అన్నాడు.

కొంత సేపు గడిచాక—"కరెన్సీకూడా సృష్టించి ఇస్తారు. అవి డూప్లికేటు నోట్లు కాదని ఆ నంబరు గల నోట్లు మరో చోట లేవని పరిశోధనలో తేలిందని కొందరు అంటుంటారు. కొంతమంది వద్ద ఉన్న గుప్త ధనం విధుల రూపేణా వీరికి చేరుతుంది. మరో కారణము ఏమిటంటే కొందరి దగ్గర ఉన్న గుప్తధనంలో తరుగు వచ్చినా యజమాన్లకు తెలి యదు. తెలిసినా తేలు కుట్టిన దొంగల్లా పడి ఉంటారు" అని చెప్పాడు.

నాకు అర్థం కాలేదు. జులగాడు లేడు. విషయం బాబా ద్వారా తెలుసుకో వచ్చునని నేను విజయ వాడ వెళ్ళాను. వారు అక్కడ లేరని, విశాఖ వెళ్ళారని తెలుసుకుని విశాఖపట్నం చేరుకున్నాను.

నేను వెళ్ళేటప్పటికి బాబా ఒంటరిగా ఉన్నారు. నన్ను చూసి, పలకరించగా నవ్వారు. నేను సాష్టాంగ నమస్కారం చేసి, ఆయన ఆశీర్వాదం పొందిన తరవాత లేచి నిలబడ్డాను. "స్వామీ! మీరు ఇచ్చిన విగ్రహం నాదే అని మా స్నేహితుడు అంటున్నాడు. ఆనవాళ్ళు సరిపోయాయి. ఇదేం చిత్రమో తెలియకుంది. తమరు నన్ను అనుగ్రహించి వాడి విగ్రహం వాడికి దొరికేటట్లు చేయండి ప్రభూ! నా మనస్తాపం తగ్గించండి స్వామీ" అని వేడుకున్నాను.

"సరిగ్గా అలాటి విగ్రహమే కావాలని కోరు కున్నావుగా. నీకు కావలసింది అనుగ్రహించాను. అతని విషయం నీకు ఎందుకు?"

"చిత్తం. అతను నా బాల్య మిత్రుడు. ఈ విగ్రహం వాడి. నాకు ఇచ్చేపేయ్ అంటున్నాడు ప్రభూ. ఏదైనా గొడవ చేస్తే ఇబ్బందుల్లో పడతాను."

"అతనిదా. అయితే అతనికే ఇచ్చేసేయ్" అని చెప్పి విశ్రాంతి కోసం శ్రీ వారు లేచి వెళ్ళి పోయారు. వారితో ఇంక మాట్లాడే అవకాశం లేదని గ్రహించి ఏమీ అర్థం కాక, ఏం చేయాలో తోచక కాసేపు అలాగే నిలబడి పోయాను. ★


## క్రిష్టమస్ మరియు సంక్రాంతి పండుగల సందర్భముగా

# ఆప్కో ఫ్యాబ్రిక్స్ అన్నిరకముల చేనేత

## వస్త్రములపై 20% స్పెషల్ రిబేటు

*ది. 15-12-78 నుండి 15-1-1979 వరకు మాత్రమే. గద్వాల, పోచంపల్లి, గుంటూరు వెంకటగిరి, ఉప్పాడ, మాధవరం, ధర్మవరం, వగైరా చీరలు, అన్నిరకముల ధోవతులు, లుంగీలు, బెడ్ షీట్సు, టవల్సు, షర్టింగ్సు, కోటింగ్సు, రెడీమేడ్ దుస్తులు, ధోవతులు వగైరా అన్నిరకముల చేనేత వస్త్రములు మా విక్రయశాలలలో లభించును. మన్నికకు, నాణ్యతకు, నవ్యతకు మా ఫ్యాబ్రిక్స్ ప్రత్యేకత.*

*రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు మా బట్టల కొనుగోలుకై ప్రభుత్వముచే అడ్వాన్సు సదుపాయము కలదు. జనతా ధోవతులు, చీరలు కూడా కంట్రోల్డు ధరలకు లభించును.*

ఇట్లు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ హేండ్‌లూమ్
వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్,
హైదరాబాద్.